News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :342 | ఖమ్మం | గురువారం జనవరి 22, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# దావోస్ వేదికగా రెండో రోజు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

- రెండో రోజు రూ.23 వేల కోట్లు
- రూ.12,500 కోట్లతో రష్మి గ్రూప్ స్టీల్ కర్మాగారం
- రూ.6,000 కోట్లతో న్యూక్లర్ సంస్థ విద్యుత్ ప్లాంట్
- రూ.3,500 కోట్లతో లోరియల్ జీసీసీ
- రూ.1,000 కోట్లతో 'సర్గాడ్' విమానాల మరమ్మతు యూనిట్
- సీఎం రేవంత్‌రెడ్డితో వివిధ కంపెనీల ఎంఓయూలు



దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాల్గొంటున్న 'తెలంగాణ రైజింగ్ బృందం' రెండోరోజు బుధవారం భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో రూ.23 వేల కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు పలు సంస్థలు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు(ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. డక్టైల్ ఐరన్(డీఐ) పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... తెలంగాణలో రూ.12,500 కోట్ల పెట్టుబడితో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్(ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియా దేశానికి చెందిన 'న్యూక్లర్ ప్రొడక్ట్స్' సంస్థ సంసిద్ధత వ్యక్తంచేసింది. సౌందర్యరంగంలో ప్రపంచ అగ్రగామి సంస్థ లోరియల్... హైదరాబాద్‌లో రూ.3,500 కోట్లతో తమ మొదటి గ్లోబల్ టెక్ హబ్‌ను నవంబరులో ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. విమానయాన రంగంలో పేరొందిన అమెరికాకు చెందిన 'సర్గాడ్' సంస్థ... తెలంగాణలో 'మెయింటెనెన్స్ అండ్ రిపేర్ యూనిట్' నెలకొల్పనుంది. రానున్న 3-5 సంవత్సరాల్లో దశలవారీగా రూ.1,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ నెల 23 వరకు కొనసాగనున్న

వివరాలు 2లో..

## క్రీడా మైదానాల అభివృద్ధికి 'టాటా' సంసిద్ధత

మూసీ పునరుజ్జీవంలో భాగస్వామ్యంపై ఆసక్తి

సెమీకండక్టర్, ఈవీలలో కొత్త యూనిట్ల ఏర్పాటుపై చర్చ

టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో సీఎం భేటీ



## రేవంత్‌తో కిషన్ రెడ్డికి చీకటి ఒప్పందం ఉంది



- ఇది మీ అజ్ఞానమా? లేక సీఎం రేవంత్ తో మీకు, బీజేపీకి ఉన్న చీకటి ఒప్పందమా..?: కిషన్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- దొంగే వచ్చి దర్యాప్తు కోరమనడం విడ్డూరంగా ఉందని విమర్శలు
- సీఎం బంధువు కోసమే సింగరేణి టెండర్లలో అక్రమాలు అంటూ ధ్వజం
- సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బీజేపీ, కాంగ్రెస్ కుట్ర అని వ్యాఖ్యలు

వివరాలు 2లో..



## రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ దర్యాప్తు

- బొగ్గు గని 'సైట్ విజిట్'కు స్వీయ ధ్రువీకరణపత్రం సరిపోతుంది
- సింగరేణి యాజమాన్యమే ఇవ్వాలన్న నిబంధనతో అవినీతికి బాటలు వేశారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం కోరితే సింగరేణిపై సీబీఐ దర్యాప్తు జరిపించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఒక్క నైనీ బ్లాక్ వ్యవహారంలోనే కాకుండా సింగరేణిలో జరుగుతున్న అక్రమాలన్నిం టిపైనా చర్చ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. సంస్థ, కార్మికుల భవిష్యత్తు పరిరక్షణకు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగరేణి నష్టాల్లో

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక డ్రామా



రాష్ట్రంలో జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక డ్రామా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు రిజర్వేషన్లు అడగకుండా ఉండేందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు,

వివరాలు 2లో..

## నాకు ప్రాణహాని తలపెడితే మీరు భూమ్మీదే ఉండరు

### ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడి హెచ్చరిక

- ఇరాన్ ను భూస్థాపితం చేయాలని ఆదేశించా: ట్రంప్
- తనకేమైనా అయితే ఏం జరుగుతుందో చెప్పిన ట్రంప్
- ప్రపంచపటంలో నుంచి ఇరాన్ తుడిచిపెట్టుకుపోతుందని హెచ్చరిక
- ఖమేనీపై చెయ్యి వేస్తే ప్రపంచాన్నే తగలబెడతామన్న ఇరాన్ కు కౌంటర్

వివరాలు 2లో..




## ప్రైవేటు బస్సు దగ్ధం.. ముగ్గురి మృతి

### టైరు పేలడంతో ప్రమాదం
### మంటల్లో కాలిపోతున్న బస్సు, లారీ

అర్ధరాత్రి సమయం.. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పింది.. డివైడర్ మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది.. ఈ ఘటనలో ముగ్గురు

వివరాలు 2లో..



## వాయు కాలుష్యం నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వండి

### కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు 4 వారాల గడువు విధించిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రంగా స్పందించింది. కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీకి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతో పాటు ఢిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ, రాబోయే 4 వారాల్లోగా సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..



## మేం అడుగుతున్నది ఒక ఐసుముక్క

- అది కూడా ఖనిజాల కోసం కాదు.. రక్షణకే
- గ్రీన్‌లాండ్ స్వాధీనానికి నాటో అంగీకరించాల్సిందే
- దాని కోసం బలప్రయోగం చేయం
- దావోస్ సదస్సులో ట్రంప్ స్పష్టీకరణ

వాషింగ్టన్, దావోస్: తమ భద్రత కోసం గ్రీన్‌లాండ్‌ను యాజమాన్య హక్కుతో సహా తీసుకోవాలనుకుంటున్నామని, దానికి బలప్రయోగం మాత్రం చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. డెన్మార్క్ నుంచి దీనిని తాము తీసుకునేందుకు నాటో అనుమతించాలని, విస్తరణవాదాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయరాదని తేల్చిచెప్పారు. రెండోవిడత అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శ్వేతసౌధంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ తర్వాత దావోస్‌కు పయనమై 'ప్రపంచ ఆర్థిక

వివరాలు 2లో..






## సునీతా విలియమ్స్ పదవీ విరమణ

కేప్ కెనావెరల్: భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ (60) పదవీ విరమణ చేసినట్లు అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించింది. గత డిసెంబరు 27న ఆమె పదవీ విరమణ చేసినట్లు సంస్థ అధికారికంగా వెల్లడించింది. 27 సంవత్సరాలకు పైగా నాసా కోసం పనిచేసిన సునీత మూడు సార్లు అంతరిక్ష యాత్ర చేశారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆమె తన సుదీర్ఘ వృత్తి జీవితంలో 608 రోజుల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో బసచేసి అత్యధిక కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు.

వివరాలు 2లో..

# దావోస్ వేదికగా రెండో రోజు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

ఈ సదస్సులో మరిన్ని సంస్థలతో తెలంగాణ బృందం చర్చలు జరపనుంది.

**స్టీల్ ప్లాంట్‌తో 12 వేల మందికి ఉద్యోగాలు**

తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం బుధవారం దావోస్‌లో రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. రష్మి గ్రూప్ ప్రమోటర్ సజ్జన్ కుమార్ పట్వారి, డైరెక్టర్ సంజిబ్ కుమార్ పట్వారిలు తెలంగాణ రైజింగ్ బృందంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "తెలంగాణ విభిన్న పరిశ్రమలతో బలమైన పారిశ్రామిక వ్యవస్థగా ఎదుగుతోంది. ముఖ్యంగా తయారీ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను, బొగ్గు సరఫరా లింకేజీలు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు. రూ.12,500 కోట్లతో ఏర్పాటు చేయనున్న స్టీల్ ప్లాంట్ లేబర్-ఇంటెన్సివ్ తయారీ విధానంతో పనిచేస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని డైరెక్టర్ సంజిబ్ కుమార్ తెలిపారు. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యంపైనా చర్చలు జరిగాయి. రష్మి గ్రూపు ఆసియాలోని 40 దేశాలు, యూరప్, ఆఫ్రికా, ఉత్తర, దక్షిణ అమెరికా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

**క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీలో మరో ముందడుగు**

తెలంగాణ రాష్ట్రం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో మరో ముందడుగు వేసింది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో న్యూక్లర్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. రియాక్టర్ విద్యుత్ ప్లాంట్ నెలకొల్పడానికి సంసిద్ధత వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా.జాన్ బాబిక్, గ్రూప్ సీఈవో, డైరెక్టర్ అనిల్‌కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈవో, డైరెక్టర్ మొలుగు శ్రీపాల్‌రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 2047 నాటికి నెట్-జీరో లక్ష్యాన్ని సాధించడమే తెలంగాణకు ప్రధానమని స్పష్టంచేశారు. స్లోవేకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్, భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడింది. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ సుమారు రూ.6,000 కోట్లు.

**హైదరాబాద్‌లో తొలి బ్యూటీ-టెక్ జీసీసీ**

ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో బుధవారం లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలి బ్యూటీ-టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని అధికారికంగా ఖరారు చేశారు. "ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం... 'భారత్ నుంచి ప్రపంచం కోసం' సౌందర్య పరిష్కారాలను కనుగొనడానికి స్థానిక ప్రతిభలో నైపుణ్యాలను పెంపొందిస్తుంది. 2030 నాటికి రూ.3,500 కోట్లకుపైగా పెట్టుబడితో ఈ హబ్... ఒక గ్లోబల్ పవర్‌హౌస్‌గా మారుతుంది. ఏఐ నిపుణులు, టెక్ ఇంజనీర్లు, డేటా సైంటిస్టులకు 2,000కిపైగా ఉద్యోగావకాశాలను కల్పించనుంది" అని ఎంఓయూ అనంతరం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "లోరియల్ తన కొత్త గ్లోబల్ టెక్ హబ్ కోసం హైదరాబాద్‌ను ఎంచుకోవడం సంతోషంగా ఉంది. ఈ నిర్ణయం తెలంగాణలోని ఇన్నోవేటివ్ పర్యావరణ వ్యవస్థపై, అత్యంత నైపుణ్యమున్న ప్రతిభావంతులపై ప్రపంచ దిగ్గజ సంస్థలకున్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌కు మద్దతిస్తుంది" అని పేర్కొన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... "మెడ్‌టెక్, హెల్త్‌టెక్‌లతోపాటు బ్యూటీ-టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోంది. జీసీసీతోపాటు ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను పరిశీలించాలి" అని లోరియల్ ప్రతినిధులను కోరారు. లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ మాట్లాడుతూ... "ఈ ఒప్పందం ఇండో-ఫ్రాన్స్ ఇన్నోవేషన్ సంవత్సరం-2026లో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుంది. అత్యాధునిక, ఏఐ-ఆధారిత సౌందర్య పరిష్కారాలను పెద్ద ఎత్తున అందించడాన్ని వేగవంతం చేస్తుంది. హైదరాబాద్‌కు తీసుకురానున్న ఈ టెక్ హబ్... డిజిటల్, సాంకేతిక నైపుణ్యమున్న టెక్ ప్రతిభలో రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతుంది.

## నాకు ప్రాణహాని తలపెడితే మీరు భూమ్మీదే ఉండరు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన ప్రాణాలు హరించేందుకు ఇరాన్ యత్నిస్తే...ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందంటూ హెచ్చరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వెల్లడించారు. తాజాగా మరోసారి అదే తరహా హెచ్చరికలు చేశారు. కాగా.. తమ దేశంలో కొనసాగుతున్న నిరసనలకు, నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని చెబుతూ ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతిస్తున్నారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలనీ అమెరికా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మా నేత లక్ష్యంగా దాడికి దిగే చేతులు తెగిపడటమే కాకుండా వారి ప్రపంచాన్ని మంటల్లో ముంచెత్తుతామనే విషయం అమెరికా అధ్యక్షుడికి బాగా తెలుసు. దురాక్రమణ జరిగితే.. దానిని దీటుగా ఎదుర్కొంటాం' అని ఇరాన్ సైనిక దళాల అధికార ప్రతినిధి జనరల్ అబుల్‌ఫజల్ హెచ్చరించారు. మరోవైపు, అమెరికాకు చెందిన యుద్ధ విమానాల వాహక నౌక యూఎస్‌ఎస్ అబ్రహాం లింకన్‌తో పాటు మరికొన్ని యుద్ధ నౌకలు దక్షిణ చైనా సముద్రం నుంచి బయలుదేరి మలక్కా జలసంధి మీదుగా హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించాయి. అవి కొద్ది రోజుల వ్యవధిలోనే ఇరాన్ సమీపానికి చేరుకునే అవకాశం ఉంది. ఇరాన్‌తో ఉద్రిక్తతలు తీవ్రమైన నేపథ్యంలో అమెరికా యుద్ధ నౌకల మోహరింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

## ప్రైవేటు బస్సు దగ్ధం.. ముగ్గురి మృతి

-మొదటిపేజీ తరువాయి

అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు వెళ్తున్న ఓ ఏఆర్‌బీసీవీఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం అర్ధరాత్రి 2 గంటలు దాటాక నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్ద ప్రమాదానికి గురైంది. టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు లారీ డ్రైవర్, క్లీనర్ మృతిచెందారు. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించాయి. ఆ దారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్ వాహనాన్ని ఆపి బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. కిటికీల్లోంచి దూకేయడంతో పదిమందికిపైగా ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. మంటలు విస్తరించడంతో లారీ కూడా కాలిపోయింది. బస్సు డ్రైవరుతో పాటు లారీ చోదకుడు, క్లీనర్ మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## ఫోన్ ట్యాపింగ్ విచారణ ఒక డ్రామా

- మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి నిర్వహించారు. కవిత, జాగృతి నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాము అధికారంలోకి వస్తే శ్రీకాంతాచారి జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. సికింద్రాబాద్ జిల్లా కావాలని అడిగిన వాళ్లను గతంలో భారాస అణచివేసిందని, ఇప్పుడు మాత్రం సికింద్రాబాద్ కార్పొరేషన్ కావాలని కేటీఆర్ అడగటం విచిత్రంగా ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నేతలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాల అభివృద్ధికి 'టాటా' సంసిద్ధత

తెలంగాణలో క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తంచేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగస్వామ్యంపైనా ఆసక్తి చూపింది. తయారీ రంగంలో కొత్తయూనిట్ల స్థాపనపైనా చర్చించింది. ఈ మేరకు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో బుధవారం టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్-2047, ప్రభుత్వ విధానాలు, రాష్ట్రంలోని పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని ఆయనకు ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ప్రణాళికాబద్ధమైన ఆలోచన విధానానికి ప్రణాళిక రూపొందించడంపై టాటా ఛైర్మన్ ప్రశంసించారు. పెట్టుబడుల కోసం కాకుండా... విధానాలు, ఫ్యూచర్ విజన్‌ను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముందుకెళ్తోందని చంద్రశేఖరన్ అభినందించారు. హైదరాబాద్‌లోని ప్రధాన క్రీడా మైదానాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దే ఆలోచనలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... టాటా గ్రూప్ ఛైర్మన్‌తో పంచుకున్నారు. క్రీడా మైదానాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. దేశంలో ప్రతిభ ఉన్నా.. క్రీడల్లో రాణించడానికి తగిన మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. యువతలో నైపుణ్యాల అభివృద్ధిపైనా వారు చర్చించారు. 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చడంలో టాటా టెక్నాలజీస్‌తో కలిసి పనిచేస్తున్నామంటూ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ దర్యాప్తు

- మొదటి పేజి తరువాయి

కూరుకుపోయిందని, కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తే లాభాల్లో తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆయన బుధవారం దిల్లీలో విలేకరులతో మాట్లాడారు. "సింగరేణి కోల్ బ్లాక్‌కు సంబంధించిన వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు జరపకుండా కేంద్ర మంత్రి ఏం చేస్తున్నారంటూ కొందరు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 51% ఉన్న ఆ సంస్థలో దర్యాప్తు జరపడానికి స్థానిక ప్రభుత్వ అనుమతి ఉండాలి. ఆ విషయం తెలిసీ కొందరు నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. సింగరేణికి గత భారాస ప్రభుత్వం రూ.32 వేల కోట్ల బకాయిలు పెడితే... ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు హయాంలో రూ.47 వేల కోట్లకు చేరుకున్నాయి. దీనివల్ల ఉద్యోగులకు అప్పులు చేసి జీతాలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. గ్రేడ్-11 బొగ్గు టన్ను ధర కోల్‌ఇండియాలో రూ.1,605 మాత్రమే ఉంటే... సింగరేణిలో రూ.4,088 ఉంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ దోపిడీయే ప్రధాన కారణం. కోల్ ఇండియా బొగ్గు నాణ్యత (86%)తో పోలిస్తే సింగరేణి బొగ్గు నాణ్యత (48%) పడిపోయినా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం లేదు. దీంతో సింగరేణి బొగ్గు తమకొద్దంటూ ఎన్టీపీసీ, ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు ఉత్తరాలు రాశాయి. ఫలితంగా సంస్థ భవిష్యత్తు అంధకారమయంగా మారే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలోని సింగరేణి భూములను ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఆక్రమించుకోవడానికి గత భారాస ప్రభుత్వం అవకాశం ఇవ్వగా... ప్రస్తుత కాంగ్రెస్ సర్కారూ అదే చేస్తోంది. ఈ అంశంపై పాలకమండలి సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు ప్రశ్నించినా ఫలితం లేదు. సింగరేణి యాజమాన్య హక్కులన్నీ రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లోనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పాలకమండలి తీరుతో విభేదించడం మినహా ఏమీ చేయలేని పరిస్థితి ఉంది. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. అక్రమాలను పూర్తిగా అరికట్టాలి. అందుకే నా ఆదేశాలతో అత్యవసర పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసి... రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి డైరెక్టర్లు, సీఎండీతో కేంద్ర బొగ్గుశాఖ అధికారులు మాట్లాడారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి తిరిగివచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తారు. కేంద్ర మంత్రిగా సంస్థకు అన్నిరకాల సహాయాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా. అయితే అవినీతి, అక్రమాలతో సంస్థ భవిష్యత్తును రోడ్డున పడేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

**వాటాలపై మంత్రుల మధ్య విభేదాలతోనే దోపిడీ వెలుగులోకి...**

వాటాల విషయంలో రాష్ట్ర మంత్రుల మధ్య తలెత్తిన విభేదాల కారణంగానే సింగరేణిలో జరుగుతున్న దోపిడీ వ్యవహారాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. నైనీ బ్లాక్‌లో బొగ్గు వెలికితీత, రవాణా టెండర్‌లో 'సైట్ విజిట్'కు సంస్థ యాజమాన్యం ధ్రువీకరణ పత్రం జారీ చేయాలన్న నిబంధన చేర్చడం విస్మయకరం. దేశంలో అనేకచోట్ల సైట్ విజిట్ నిబంధన ఉంది. పూర్తి వివరాలు తెలియకుండా టెండర్ వేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయన్న ఉద్దేశంతోనే టెండర్‌లో పాల్గొనే ప్రతిఒక్కరూ సైట్ విజిట్ చేయాలని, అలా చేసినట్లు స్వీయ ధ్రువీకరణపత్రం జతచేస్తే సరిపోతుందని మాత్రమే కేంద్రం చెప్పింది. కానీ, ఆ నిబంధనను పక్కనపెట్టి సైట్ విజిట్ చేసినట్లు యాజమాన్యం ధ్రువీకరణపత్రం ఇవ్వాలన్న నిబంధనను తెరపైకి తెచ్చి అవినీతికి బాటలు వేశారు. మంత్రులు తమకు నచ్చినవారికి మాత్రమే ధ్రువీకరణపత్రం జారీ చేసి, వారికే టెండర్లు దక్కేలా చేయాలని ఎత్తులు వేశారు. మంత్రుల మధ్య గొడవల కారణంగా ఆ వ్యవహారం బయటపడటంతో ఇప్పుడు టెండర్లను రద్దు చేశారు. గతంలోనూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే నైనీ బ్లాక్ తవ్వకాలకు టెండర్లు పూర్తి చేసినా ఏదో కారణంతో చివరి నిమిషంలో ఆపేశారు. ఇకముందు జరిగే టెండర్ల ప్రక్రియ పరిశీలనకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## వాయు కాలుష్యం నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

కాలుష్య నివారణ చర్యల విషయంలో ఇకపై ఎలాంటి సాకులు, అభ్యంతరాలు వినేది లేదని తేల్చి చెప్పింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలిలతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో గాలి నాణ్యత రోజురోజుకూ దిగజారుతుండటంపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని అరికట్టడానికి దీర్ఘకాలిక చర్యలు అవసరమని స్పష్టం చేసింది. ఈ కేసులో సీఏక్యూఎం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. దిల్లీలో కాలుష్యం తగ్గించడానికి సీఏక్యూఏ మొత్తం 15 దీర్ఘకాలిక చర్యలను సిఫార్సు చేసిందని తెలిపారు. 'ఈ చర్యలు చాలా ముఖ్యమైనవి. వీటిని అమలు చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదు' అని ధర్మాసనం పేర్కొంది. 'కాలుష్యాన్ని వెదజల్లే వాహనాలను దశలవారీగా రోడ్ల నుంచి తొలగించాలి. పొల్యూషన్ అండర్ కంట్రోల్ (పీయూసీ) విధానాన్ని మరింత బలోపేతం చేయాలి. రైలు రవాణా వ్యవస్థను, మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరించాలి. ఎలక్ట్రిక్ వాహనాల పాలసీని సవరించి, వాటి వాడకాన్ని పెంచాలి' తదితర సిఫార్సులను సీఏక్యూఎం చేసింది.

# మేం అడుగుతున్నది ఒక ఐసుముక్క

-మొదటిపేజీ తరువాయి

వేదిక'ను ఉద్దేశించి ప్రత్యేకంగా ప్రసంగించారు. అది 70 నిమిషాలసేపు కొనసాగింది. రెండుచోట్ల గ్రీన్‌లాండ్ అంశం ప్రస్తావనకు వచ్చింది. నాటోను చాలా ఆనందింపజేసేలా, తాము కూడా ఎంతో సంతోషపడేలా ఈ వ్యవహారాన్ని కొలిక్కి తీసుకువద్దామని ఆయన అన్నారు.

**సరేనంటే సంతోషిస్తాం**

"ప్రపంచాన్ని రక్షించేందుకు మేం 'ఒక ఐస్ ముక్క'ను అడుగుతున్నాం. (నాటో) వాళ్లు దానిని వదిలిపెట్టరట. వాళ్లు సరేనంటే మేం ఎంతో సంతోషిస్తాం. ఒకవేళ వాళ్లు నో చెబితే మేం దానిని గుర్తుపెట్టుకుంటాం. బలాన్ని ప్రయోగించనిదే మాకు ఏదీ దొరక్కపోవచ్చు. అలాచేస్తే మమ్మల్ని ఎవరూ ఆపలేరు. కానీ నేను అది చేయను. సరేనా.? గ్రీన్‌లాండ్ అంటే భూమి కాదు. అదొక భారీ మంచుముక్క. అమెరికా, చైనా, రష్యా మధ్య ఉండటం వల్ల వ్యూహాత్మకంగా మాకు అదెంతో కీలకం. అంతేగానీ ఆ మంచుకింద భారీగా ఉన్న అరుదైన ఖనిజాల కోసం కాదు. దశాబ్దాలుగా మేం ఇచ్చినదానితో పోలిస్తే ఇప్పుడు అడుగుతున్నది చాలాచిన్నది" అని దావోస్‌లో చెప్పారు. డెన్మార్క్ నుంచి గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు వెంటనే సంప్రదింపులు మొదలుపెట్టాలన్నారు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో డెన్మార్క్‌ను అమెరికా కాపాడినా ఆ దేశంలో తమపట్ల కృతజ్ఞత లేదని విమర్శించారు. ఐరోపా బాగుండాలనే తాను కోరుకుంటానని, అయితే అది సరైన దిశలో వెళ్లడం లేదని చెప్పారు.

**భద్రత కోసమే నియంత్రణ**

రక్షణ కొరవడిన గ్రీన్‌లాండ్ నిజానికి ఉత్తర అమెరికా భూభాగమేనని ట్రంప్ చెప్పారు. ఆర్కిటిక్ భూభాగంలో తవ్వకాలు చేయడం కష్టమని, కొన్ని వందల అడుగులకొద్దీ మంచును తవ్వాల్సి ఉంటుందని తెలిపారు. 'చాలామంది మిత్రులకు, కొందరు శత్రువులకు అభివాదం' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అతి చేరువగా ఉన్నామని చెప్పారు. తన బదులు కమలాహారిస్, జో బైడెన్‌లాంటివాళ్లు నెగ్గి ఉంటే ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధం వచ్చి ఉండేదన్నారు. చైనాలో ఎక్కడా గాలిమరలు కనిపించవని, ఐరోపాలో అవివేకులకు మాత్రం వాటిని అమ్మి ఆ దేశం సొమ్ము చేసుకుంటుందని విమర్శించారు. తాను ప్రతి దేశంతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నానని, ఏ దేశాన్నీ నాశనం చేయాలనుకోవడం లేదని స్పష్టంచేశారు. ట్రంప్ ప్రసంగాన్ని వినేందుకు ప్రతినిధులు పెద్దఎత్తున ఉత్సాహం చూపించారు. రెండు గంటల ముందే వారంతా బారులు తీరారు. కొన్ని వందలమంది బయటే ఉండిపోయి తెరలపై వీక్షించాల్సి వచ్చింది. మరోపక్క ఆయన్ని వ్యతిరేకిస్తూ పలువురు ప్రదర్శనలు చేశారు.

**మరే అధ్యక్షుడు ఇంతమందిని రక్షించలేరు**

తాను చేస్తున్న పనులతో దేవుడు కూడా ఎంతో గర్విస్తుంటాడని ట్రంప్ శ్వేతసౌధంలో చెప్పారు. 'క్రైస్తవులు, యూదులు సహా అనేకమంది ప్రాణాలను మేం కాపాడుతున్నాం. మరో అధ్యక్షుడెవరూ ఇంతమందిని రక్షించలేరు' అని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. "నేను జోక్యం చేసుకుని ఆపకపోయి ఉంటే భారత్, పాకిస్థాన్‌లు అణుయుద్ధానికి వెళ్లేవి. దానిని ఆపడం ద్వారా కొన్ని మిలియన్లమంది ప్రాణాలను రక్షించాను. అంతూపొంతూలేని ఎనిమిది యుద్ధాలను పది నెలల్లో ఆపాను" అని పునరుద్ఘాటించారు. నోబెల్ బహుమతుల ఎంపికలో నార్వే ప్రభుత్వానిదే కీలక పాత్ర అని, వారికి నియంత్రణ లేదని ఎవరు చెప్పినా నమ్మవద్దని అన్నారు. వారు ఉద్దేశపూర్వకంగానే తనకు బహుమతి దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు.

**నాటోకు నేను చేసినంతగా ఎవరూ చేయలేదు**

ఫ్రాన్స్‌లో రాజకీయ అస్థిరత కారణంగా అధ్యక్షుడిగా మెక్రాన్ ఎక్కువ రోజుల ఉండరని ట్రంప్ వ్యాఖ్యానించారు. నాటో కూటమిలోని దేశాలు అమెరికాతో అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. "నాటో కోసం నేను చేసినంత పని ఎవ్వరూ చేయలేదు. నాటో మాతో న్యాయంగా వ్యవహరించాలి. అవసరమైతే మేం వారిని కాపాడతామనే నమ్మకం నాకు ఉంది. మాకు సాయం అవసరమైతే వారు వస్తారా? ఈ విషయంలో నాకు అనుమానాలున్నాయి" అని ట్రంప్ అన్నారు.

**ఐరాస ఘోరంగా విఫలమైంది**

అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటంలో ఐక్యరాజ్యసమితి ఘోరంగా విఫలమైందని ట్రంప్ విమర్శించారు. అందుకే గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి, పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పడానికి ఒక మండలి అవసరమైందని చెప్పారు. సామర్థ్యానికి తగ్గట్టుగా ఐరాస ఎప్పుడూ పనిచేయలేదని విమర్శించారు. తాను ఎప్పుడూ ఐరాసను ఆశ్రయించలేదని, అలాంటి ఆలోచన కూడా చెప్పారు. ఎలాంటి ఉపయోగం లేకున్నా ఐరాస కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. సుంకాల కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో తనకు తెలియదని చెప్పారు. ఒకవేళ కేసును తాము ఓడిపోతే దానికి తగ్గట్టుగా ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందన్నారు. ట్రంప్ పాలనలో 365 రోజులు.. 365 విజయాలు అంటూ శ్వేతసౌధం ఒక నివేదిక విడుదల చేసింది.

## సునీతా విలియమ్స్ పదవీ విరమణ

-మొదటిపేజీ తరువాయి

దాదాపు మూడు దశాబ్దాలు పనిచేసి పదవీ విరమణ చేసిన సునీతకు నాసా కొత్త పరిపాలనాధికారి జారెడ్ ఇసాక్‌మన్ శుభాకాంక్షలు తెలిపారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాకు చెందిన దీపక్ పాండ్యా, స్లోవేనియాకు చెందిన ఉర్సులిన్ బోనీ పాండ్యాల కుమార్తె అయిన సునీత 1965 సెప్టెంబరు 19న అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో జన్మించారు. మంగళవారం దిల్లీలోని అమెరికన్ సెంటర్‌లో జరిగిన 'ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్' (కళ్లు తారలపై, కాళ్లు భూమిపై) కార్యక్రమంలో సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంతరిక్షయానం జీవితం పట్ల తన దృక్పథాన్ని మార్చేసిందని పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమండలాన్ని చూసినప్పుడు ఒకే గ్రహంపై సహవాసులైన మనుషులు ఏవేవో విషయాలపై వాదులాడుకోవడం, విభేదించుకోవడం మూర్ఖత్వమే అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## రేవంత్‌తో కిషన్ రెడ్డికి చీకటి ఒప్పందం ఉంది

సింగరేణి బొగ్గు గనుల టెండర్ల కుంభకోణంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ స్కామ్‌పై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వైఖరిని తప్పుబడుతూ, సీఎం రేవంత్ రెడ్డితో బీజేపీకి చీకటి ఒప్పందం ఉందేమోనని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బావమరిదికి అక్రమంగా టెండర్ కట్టబెట్టేందుకే దేశంలో ఎక్కడా లేని 'సైట్ విజిట్' నిబంధనను కొత్తగా చేర్చారని కేటీఆర్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో మైనస్ 20 శాతానికి ఖరారైన టెండర్లను రద్దు చేసి, ఇప్పుడు దాదాపు 10 శాతం ప్లస్‌కు కాంట్రాక్టులు అప్పగించడం దారుణమని విమర్శించారు. ఈ కుంభకోణంలో ప్రధాన దోషే ముందుకొచ్చి సీబీఐ విచారణ కోరాలని కేంద్రమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. "పట్టపగలు దోపిడీ చేసిన దొంగే స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణ జరపమని కోరతాడా?" అని నిలదీశారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇంత భారీ అవినీతి జరుగుతున్నా ప్రేక్షకపాత్ర వహించడంపై కేటీఆర్ మండిపడ్డారు. ఇది కిషన్ రెడ్డి అజ్ఞానమా లేక కాంగ్రెస్‌తో కుమ్మక్కా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని నష్టాల్లోకి నెట్టి, ఆ తర్వాత సంస్థను ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు.ఈ స్కామ్‌పై విచారణ జరపాలని సింగరేణి కార్మికులు 'జంగ్ సైరన్' మోగించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడే వరకు కార్మికులతో కలిసి తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## మెదక్ ఎంపీ కి వినతి పత్రం, చేగుంట తపస్ సంఘం



**జనవరి 21 (సీ కే న్యూస్) చేగుంట/** చేగుంట మండల కేంద్రంలోని మండల తపస్ ఆధ్వర్యంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మెదక్ లో ఏర్పాటు చేయాలని, మెదక్ పార్లమెంట సభ్యులు శ్రీ రఘునందన్ రావు కి వినతి పత్రం అందజేసిన, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దుబాషి భాస్కర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్,రంగారెడ్డి ,మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పట్లూరి యాదగిరి, బాలిశెట్టి రేఖ, సుమతి, మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, మండల బాధ్యులు సరస్వతి, రాధా, విజయలత , తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ శైక్ అజీజ్:**ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం కబడ్డీ క్రీడకు సంబంధించిన డ్రావీజూ మహాదేవ రెడ్డి పీటీలు సమక్షంలో మరియు యువజన సంఘాల సమక్షంలో అఖిలపక్ష నాయకులు సమక్షంలో డ్రా తీయడం జరిగింది ఈనెల 23 వ తారీఖు రోజున ఆత్మకూర్ హైస్కూల్లో క్రీడలు ప్రారంభం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ వార్డు మెంబర్లు బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు చందర్ గౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ జన్నాయి కోడి నాగేష్ మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి బిజెపి నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి బండారు సత్యనారాయణ లోడి వెంకటయ్య గౌడ్ పరకాల రాంబాబు బబ్బుల్ లింగం నేతాజీ యువజన మండల అధ్యక్షులు దొంతర బోయిన మురళీకృష్ణ శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు మజ్జిగ నరసయ్య సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్ యువజన నాయకులు గుండె గాని కిరణ్ బండారు సాయి ఎలేందర్ సుభాష్ లోడి ప్రదీప్ కందడి మధు భరత్ తదితరులు పాల్గొన్నారు

## పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన చింతకాని మండల పలువురు ప్రముఖులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి ఉపేందర్ -కవిత దంపతుల రెండవ కుమారుడు సాన్విత్ కు
పుట్టి వెంట్రుకల కార్యక్రమాన్ని బంధువులు స్నేహితులు ఆత్మీయుల,మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు చిన్నారులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో.. చింతకాని మండల ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, చింతకాని ఎ ఎస్ ఐ సత్యనారాయణ, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్& మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, గ్రామ సెక్రెటరీ చామర్తి కృష్ణమాచారి, సర్పంచ్ తాళ్ళూరి స్వప్న -రమేష్, వైస్ సర్పంచ్ అలవాల శ్రీదేవి, వెంకటేశ్వర్లు,వార్డ్ సభ్యులు తోటుకూరి హరీష్, గమిడి శీను, గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు,తన్నీరు పుల్లారావు, సింగ్ కిషోర్, తోటకూరి నరసింహారావు, కాశీమల లక్ష్మణ్, దోకుపర్తి బాబు రావు,నాగేష్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉదయం 10 గంటలకు నాగలవంచ యుపిఎస్ స్కూల్లో సీఎం కప్ టోర్నమెంట్.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ గ్రామ క్రీడాకారులకు,క్రీడాభిమానులకు, యువతీ యువకులకు,గ్రామ పెద్దలకు తెలియజేయునది ఏమనగా...!!! 2025-26 సిఎం కప్ టోర్నమెంట్లో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు మన నాగులవంచ యూపియస్ స్కూల్ లో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ & గ్రామ సర్పంచ్ శ్రీమతి నారగాని.రాంబాయి గార్లచే (కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్) గేమ్స్ ప్రారంభోత్సవం చేయబడును...కావునా గేమ్స్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ యొక్క ఆన్లైన్ అప్లికేషన్స్ & టీమ్స్,ఆదార్ కార్డులు,క్రీడా దుస్తులతో నేడు ఉదయం 9 గంటల కల్లా గ్రౌండ్ లో అటెండ్ కాగలరు...ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతకాని వీజూఎంశీ ,వీవశీ , ఎస్సై విచ్చేయడం జరుగుతుంది. కావునా గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు,పెద్దలు, ప్రజలు ఈ యొక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయగలరని కోరుతూ మనవి... ఏ...గమనిక:- గ్రామంలో గల ్రావ్ లు తమ యొక్క సహాయ,సహకారాలను అందించగలరు అని కోరుచున్నాము... సర్పంచ్ & సెక్రెటరీ , గ్రామ పంచాయతీ,నాగులవంచ.

# పచ్చదనం-పరిశుభ్రత దిశగా పాఠశాలల అడుగులు వేయాలి..

### కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పురస్కారాలు అందజేత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 21,** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని నందు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 8 పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ అందజేశారు.జిల్లాలోని మొత్తం 1673 పాఠశాలలు స్వచ్ఛత ఏవం హరిత విద్యాలయ రేటింగ్స్ నందు రిజిస్టర్ చేసుకొనగా, దాని నుండి 6 పాఠశాలలు రూరల్ ఏరియా నుండి, 2 పాఠశాలలు అర్బన్ ఏరియాలోను, మొత్తం 8 పాఠశాలలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి మెమొంటో, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలన్నీ ఇదేవిధంగా పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలోనూ, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలోనూ పోటీపడాలని, అన్ని పాఠశాలలు 5 స్టార్ రేటింగ్ ను పొందాలని సూచించారు. జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో ఎంపికైన ఈ పాఠశాలలు రాష్ట్ర స్థాయికి నామినేట్ చేయబడ్డాయని, రాష్ట్రస్థాయిలో కూడా అవార్డును సాధించినట్లయితే జాతీయస్థాయికి ఎంపికై లక్ష రూపాయల నగదు బహుమతి కూడా ఆ పాఠశాలకు అందజేస్తారని తెలియజేశారు.ఎస్ హెచ్ వి ఆర్ జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు మండల పరిషత్



ప్రాథమిక పాఠశాల, అంజనాపురం బూర్గంపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సంజయ్ నగర్, ఇల్లందు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బుడ్డగూడెం, బూర్గంపాడు మండలం
భద్రాచలం పబ్లిక్ స్కూల్, బూర్గంపాడు మండలం , సెంట్రల్ గవర్నమెంట్ ఆటమిక్ ఎనర్జీ స్కూల్, అశ్వాపురం మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొరంపల్లి బూర్గంపాడు మండలశీ , కేజీబీవీ. పాల్వంచ, పాల్వంచ మండలం,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సత్యనారాయణ పురం ఇల్లందు మండలం.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, కమ్యూనిటీ మోబిలైజేషన్ అధికారి యస్. కె. సైదులు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజు శేఖర్, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మండల స్థాయి పదవ తరగతి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్ష జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకానిలోలి మండల సాంఘిక శాస్త్ర ఫోరమ్ అధ్యక్షులు యన్. సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రతిభా పరీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకాని ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర శర్మ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు.
ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు మరియు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాల్గొని ఈ ప్రతిభా పరీక్ష ద్వారా విద్యార్థులు తమ జ్ఞానాన్ని పరీక్షించుకోవడంతో పాటు, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే దిశగా ముందడుగు వేయడానికి ఉపకరిస్తాయని, వార్షిక పరీక్షలలో విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో ,నిర్భయంగా పరీక్ష వ్రాసి మండలాన్ని జిల్లాలో ప్రథమ స్థానాన్ని నిలపాలని కోరడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోస్ మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది .
ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలు .
ఆంగ్ల మాధ్యమంలో
ప్రథమ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రొద్దుటూరుకు చెందిన పి. లక్ష్మాచారి
ద్వితీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుమూరు కు చెందిన ఎస్.కె అబ్దుల్ కలాం.
తృతీయ స్థానం: జడ్.పి.హెచ్.ఎస్ పందిళ్ళపల్లి కి చెందిన ఎన్ ఏసుమిత్ర .
తెలుగు మాధ్యమంలోలి
ప్రథమ స్థానం: గవర్నమెంట్ ఉన్నత పాఠశాల నాగులవంచ కు చెందిన వి.రఘు.
ద్వితీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందిళ్ళపల్లి చెందిన ఎస్కే .నజీర్ .
తృతీయ స్థానం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పందిళ్ళపల్లి చెందిన డి. రిత్విక సాధించి జిల్లాస్థాయికి ఎంపిక కావడం జరిగింది. చివరిగా ఫోరం కార్యదర్శి డి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థులను చక్కగా తర్ఫీదు ఇచ్చి విద్యార్థులను తీసుకువచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామవరం ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పాతర్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్కే ఖాదర్ ,రామ నరసింహారావు, పుల్లారావు, నాగేశ్వరరావు, ఎస్కే కాజా, ధర్మరాజు , కొండపల్లి శ్రీను ,మౌనిక , కవిత పాల్గొన్నారు

## సి కె న్యూస్ తెలుగు దినపత్రిక చైర్మన్ బి, ఉపేందర్ ను మండల రిపోర్టర్స్ కలవడం జరిగింది



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** సి.కె న్యూస్ తెలుగు దినపత్రిక,తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,సి కె న్యూస్ తెలుగు దినపత్రిక చైర్మన్ బి ,ఉపేందర్ గారిని హైదరాబాదులో, అంబర్ పేట్ ఆఫీసులో మోత్కూర్ రిపోర్టర్ వల్లపు దాసు నవీన్, ఆత్మకూర్ (యం) రిపోర్టర్,షేక్ అజీజ్, వలిగొండ రిపోర్టర్ బాలరాజు, రిపోర్టర్స్ కు ఆఫీసులో కలవడం జరిగింది అదేవిధంగా సి.కె న్యూస్ తెలుగు దినపత్రిక చైర్మన్, బి ఉపేందర్ గారు రిపోర్టర్స్ లకు లోగోలు ఐడెంటి కార్డ్స్ స్టిక్కర్స్ రిపోర్టర్లకు అంబర్ పేట్ ఆఫీసులో అందించడం జరిగింది

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ శివప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన సీతంపేట మాజీ సర్పంచ్ నారు పోగు కొండలరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం నుండి సీతంపేట మీదగా చిన్నమండవ వరకు రెండు గ్రామ ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని చదువుకుంటున్న పిల్లల పరీక్షల సమయం దగ్గరలో ఉన్నందున అదేవిధంగా ఉపాధి కోసం వివిధ పనులు నిమిత్తం ఖమ్మం వెళ్ళేవారికి ఇబ్బందిగా ఉన్నందున వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని సీతంపేట మాజీ గ్రామ సర్పంచ్ నారపొగు కొండలరావు ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ని కలిసి విజ్ఞప్తి చేయటం జరిగింది దానికి వారు వెంటనే సానుకూలంగా స్పందించి మేడారం గిరిజన జాతర పూర్తి అయిన వెంటనే బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు అంతే కాకుండా చిన్నమండవ నుంచి పొలంపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తి అయినందున బస్ సౌకర్యం కల్పించాలని కోరగా అటు కూడా పరిశీలించి ఏర్పాటు చేస్తామని తెలిపారు

## నాగులవంచ పోస్ట్ ఆఫీస్ నందు తపాల మేళ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని నాగులవంచ పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన అన్ని రకముల పథకములు ,ఇన్సూరెన్స్ పాలసీలు గురించి ఖమ్మం డివిజనల్
సూపరింటెండెంట్ వీరభద్ర స్వామివివరించినారు.ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ రాజేష్ ఇన్సూరెన్స్ పాలసీలయొక్కప్రాముఖ్యతను టాటా ఇన్సూరెన్స్, ఆదిత్య బిర్లా,రిలయన్స్,వివిధఇన్సూరెన్స్ పథకములను గురించి వివరించినారు.ఈకార్యక్రమంలో ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ ఇంస్పెక్టర్ నరసింహ, మెయిల్ ఓర్సల్ శ్రీ మల్లికార్జున్, ఎన్ యు జి డి ఎస్డివిజన్కార్యదర్శి ఎమ్ రాంప్రసాద్, నాగులవంచ పోస్ట్మాస్టర్ తోటకూరి పుల్లారావు, ఎన్ యు జి డి ఎస్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్
రామయ్య , చింతకాని ఎస్ ఓ పోస్టల్ స్టాఫ్
బిపిఎంసోదరులుబాలాజీ, అఖిల , ఉస్మాన, ఏబీపీఎం సోదరులు సుధాకర్ , వంశి, నరేష్, జ్ఞానేశ్వర్, ఋషి, గోపి, రాష్ట్రపంచాయతీరాజ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటిశాంతయ్య,
పెద్ద సంఖ్యలో గ్రామస్తులు,
ఆర్పిఎల్ఐ మేళాలో పాల్గొని దిగ్విజయం చేసినారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి తొమ్మిదవ వార్షికోత్సవం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి 9వ వార్షికోత్సవం బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పదిమల వెంకట నరసయ్య, వైస్ చైర్మన్ గడ్డం రామారావు కమిటీ మెంబర్లు భక్తులు మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి దేవాలయం ఎనిమిదవ సంవత్సరాలు పూర్తి చేసుకుని 9వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా వార్షికోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉదయం మంగళ వాయిద్యాలతో మంగళ వాయిద్యాల తో పుష్ప అలంకరణ కార్యక్రమాలు చేశారు. ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు స్వామివారికి పాల అభిషేకాలు చేశారు. ఉదయం 9 గంటలకు శిఖర చక్రస్థానం అభిషేకం, (గుడి పైన) అభిషేకం చేశారు. 11 గంటలకు హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తదనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు భక్తులు 2000 మంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్త మహాసేన గ్రామ పెద్దలు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జనవరి 21,**77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఫైర్ ఇంజెన్ అందుబాటులో ఉండాలని ఫైర్ శాఖ అధికారిని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.
ఈ సమావేశం లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ దర్న చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల పోరు దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారులు ,ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు గారు



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల పోరు దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజువాణి శ్రీకాంత్ రాజుగారు వారు దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ కళాకారుల డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ తెలంగాణ రాష్ట్ర కళాకారుల బృందానికి 30 డబ్బులను అందజేశారు అదేవిధంగా ఇకముందు ఎలాంటి సహాయమైన ఆరాధ్య ఫౌండేషన్ మీకు ఎల్లవేళలా తోడుగా ఉంటుందని హామీ ఇస్తూ కళాకారులకు మద్దతు పలికినారు

## ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి...

- పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు జనవరి21 (సి కే న్యూస్)**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శివ సేనారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వికసిత్ భారత్ జీరామ్‌జీ పథకంగా అమలు చేయడం సరికాదని పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ...గ్రామీణ పేదలకు తీవ్రనష్టం కలిగించే జీరామ్‌జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 200 రోజులు పనిదినాలు కల్పించి కేంద్ర బడ్జెట్‌లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించి పేదలను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం మానుకోవాలని దేశానికి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహానత వ్యక్తి మాత్మ గాంధీ అని వారి పేరు ముమ్మాటికి కొనసాగించాలని లేకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మండల సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్,యుగేందర్ రెడ్డి,బురమోని రాములు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు రాజేష్,వీరస్వామి నాయుడు,ఎస్సీ సెల్ మండల నాయకులు వెంకటేష్,వినయ్,సత్య నారాయణ రెడ్డి,భగవంతు,బాలగౌడ్, మల్లేష్ యాదవ్,నిరంజన్ రెడ్డి,రాఘవేంద్ర,భానుప్రకాష్ రెడ్డి,రాజగౌడ్,రంగం
నరసింహ,బాలరాజు,ఉత్తమ్,సత్యనారాయణ రెడ్డి,రణధీర్ రెడ్డి,దాసరి రాముడు,నరేష్ రెడ్డి,శివసాయి,తాటికొండ, భాను,కృష్ణ,వినోద్,బాలరాజు,వెంకట్రాములు యాదవ్, రాముడు తదితరులు పాల్గొన్నారు

# సి కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరన.

ఆవిష్కరించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహా ముదిరాజ్.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 21.** యాదాద్రి భువనగిరి జిల్లా మండలం పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు మందనరసింహ ముదిరాజ్.
సి కే న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించినారు.
ఆయన మాట్లాడుతూ నిజాని నిర్భయంగా తెలిపే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని.
ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి వారిదిగా మంచి సమాచారం అందిస్తుందని. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు.
ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో వలిగొండ భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి రిపోర్టరు జి బాలరాజు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల ప్రచారజోరు పెంచిన సిపిఐ

- రామవరం 6డివిషన్ల విస్తృత సమావేశం
- రామవరం డివిజన్లలో మరింత పట్టు సాదించాలి : సాబీర్ పాషా



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**త్వరలో జరగనున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార జోరును సిపిఐ పెంచింది. ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలను సంసిద్ధులను చేసేందుకు జరుగుతున్న డివిజన్ల స్థాయి సమావేశాల్లో భాగంగా రామవరం పరిధిలోని ఆరు డివిజన్ల విస్తృత స్థాయి సమావేశం బుధవారం పార్టీ కార్యాలయం విఠల్ రావు మెమోరియల్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న రామవరం పట్టణంలో సిపిఐకి తిరుగులేదని, అనాదిగా ఇక్కడి ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని, ప్రజలకు సిపిఐ అందిస్తున్న సేవలే ఇందుకు కారణమన్నారు. కొత్తగూడెం పట్టణ అభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది తమ పార్టీయేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా రామవరం ప్రాంతంలోని డివిజన్లలో పార్టీకి బలమైన పట్టు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఈ ఆరు డివిజన్లలో సిపిఐ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. వార్డుల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, నిష్పక్షపాతంగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. రామవరం ప్రాంత ప్రజలకు పోజేషన్ సర్టిఫికెట్లు, మాజీ కార్మికులు, పేదలు నివసిస్తున్న సింగరేణి క్వార్టర్లపై హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందన్నారు. కార్యకర్తలు ఐక్యమత్యంతో శ్రమించి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, అప్పుడే మున్సిపల్ కార్పొరేషన్‌లో సమస్యలన్యుల గొంతు వినిపిస్తుందని సాబీర్ పాషా ఉద్ఘాటించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, నాయకులు గోపి కృష్ణ, రంగా రావు, గుత్తుల శ్రీనివాస్, తూముల శ్రీను, మండల రాజు, సుధాకర్, ఖయూమ్, సత్యనారాయణ చారి, జలీల్, షాహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో డబ్ల్యూ పీఎస్& జి ఏ వార్షికోత్సవం..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిఓఏ క్లబ్ నందు మంగళవారంన సాయంత్రం డబ్ల్యూ పీఎస్& జి ఏ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమమును నిర్వహించి, అనంతరం ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 లో నిర్వహించిన వివిద ఆటల పోటీల కు సంబంధించిన ఆన్యువల్ రిపోర్ట్ (వార్షిక) ను హానరరీ సెక్రెటరీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మానసిక ఉల్లసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. కార్మికులలో టీమ్ స్పిరిట్ పెంపొందించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ టీమ్ స్పిరిట్ తో బొగ్గు ఉత్పత్తి రక్షణలో కూడా మెరుగుదల ఉందని అన్నారు. సింగరేణిలో అధిక సంఖ్యలో యువ రక్తం ఉందని, క్రీడలపై ఆసక్తి చూపించే విధంగా కార్మికులు క్రీడలు ఆడేలా వెటరన్ క్రీడాకారులు కో-ఆర్డినేటర్ లు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్ లో అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కోల్ ఇండియాలో కొత్తగూడెం ఏరియా ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. డిపార్ట్మెంటల్ క్రీడలు మరియు ఆటలు పరదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించినందుకు సంబంధించిన అధికారులకు డబల్యూపిఎస్&జిఏ టీమ్ సభ్యుల ను అభినందించారు. అనంతరం కోల్ ఇండియా లో బాడీ బిల్డింగ్ విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించిన ఎం. రామకృష్ణ, అసిస్టెంట్ చైర్మెన్, జేవిఆర్ ఓసి. ×× ను శాలువాతో సత్కరించి చెక్కులను అంధించారు. అదేవిధంగా డిపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొన్ని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అనంతరం సేవా సభ్యులకు అధికారులకు బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసింహారావు, ఎస్ఓటు జిఎం జి.వి కోటి రెడ్డి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు,అధికారులు ఉపేంద్ర బాబు, అజ్మీరా శ్రీనివాస్, జి. హరీష్, ఎం. మురళీ, యూ.అభిలాష్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ మెంబర్స్ సిహెచ్. సాగర్, కె. శ్రీనివాస రెడ్డి, ఎన్.వెంకటేశ్వర్లు, ఏ. మహేశ్ ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోట రాంబాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిన్నమండవ గ్రామస్తులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోట రాంబాబు ని మధిరలో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ పుల్లారావు , గుండ్ల యాకోబు, గుండ్ల రాంబాబు పాల్గొన్నారు

## పుల్లాయిగూడెం మహిళా సంఘం భవనానికి పి,జి,జి ఆర్, స్థలం విరాళం



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎదురైన స్థలం సమస్య పరిష్కారమైంది. గ్రామానికి మహిళా సంఘం భవనం మంజూరైనప్పటికీ, తగిన ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణం నిలిచిపోయింది. ఈ విషయాన్ని గమనించిన ప్రస్తుత సర్పంచ్, నరాంల రామలింగయ్య ఉప సర్పంచ్ తండ రమేష,వి,ఓ,ఏ, జీడిమల్ల సునీత మహిళా సంఘం అధ్యక్షురాలు ఆవుల పద్మ మహిళ సభ్యులు బండారు సరోజన బండారు సత్తమ్మ అంతిరెడ్డి వజ్రమ్మ బత్తినిపులమ్మ మరియు గ్రామ సెక్రటరీ. శ్రీనివాస్ గ్రామస్తులు బండి ఉప్పలయ్య గౌడ్
మన ఊరి మాజీ సర్పంచ్ శ్రీ పెసరు గిరిజా గోపాల్ రెడ్డి గారిని సంప్రదించి మహిళా సంఘం భవనంకు స్థలం కావాలని కోరారు.
గ్రామ అభివృద్ధిపై ఉన్న మక్కువతో గిరిజా గోపాల్ రెడ్డి గారు తక్షణమే స్పందించి, తన ఇంటి పక్కనే ఉన్న విలువైన సొంత ఖాళీ స్థలాన్ని మహిళా సంఘం భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చేందుకు అంగీకరించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం, వారిపై ఉన్న మమకారంతో ఈ భవనానికి వారి పేరు పెట్టాలని ఆయన కోరారు.
సొంత భూమిని గ్రామం కోసం విరాళంగా ఇచ్చిన పెసరు గిరిజా గోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు
ఈ భవనం అందుబాటులోకి వస్తే గ్రామంలోని మహిళల అభ్యున్నతికి, వారి సమావేశాలకు ఎంతో దోహదపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నిస్వార్థంగా స్పందించిన మాజీ సర్పంచ్ శ్రీ పెసరు గిరిజా గోపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఇట్లు,
గ్రామ పంచాయతీ మరియు గ్రామస్తులు,
పుల్లాయిగూడెం

## మాజీ సర్పంచ్ తాడూరు యాదగిరి ద్వారా సి కే న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 21..** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో ప్రజెంటు సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి వారి నాన్నగారు. సంఘం మాజీ సర్పంచ్ తాడూరి యాదగిరి ఈరోజు సి కె న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ బాలరాజు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడకే ముప్పు ...

● సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు భారీ ధర్నా...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**సింగరేణి బొగ్గు పరిశ్రమ మనుగడకే ముప్పు తీసుకువస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల నుంచి రక్షించుకుంటూ సమగ్ర విచారణ చేయాలని కోరుతూ కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ భవనం నుండి బైక్ పై ర్యాలీగా పోస్ట్ ఆఫీస్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి
హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీఎంగా మార్చివేసింది. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదాన్ని తీసుకువస్తున్నది.కాంగ్రెస్ పెద్దలు సింగరేణి నీ కొత్త కొత్త అక్రమాలతో దోచుకుంటున్నారు. సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయి. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యం. సీఎం బంధువు కంపెనీ, భట్టి విక్రమార్క అనుచరులు,మరో మంత్రి కంపెనీకి దక్కేలా సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపారు. ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులు సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంగ్రెస్ పెద్దలు సింగరేణిని దోచుకునే కుట్రలు చేశారు. కోల్ ఇండియాలో ఎక్కడ లేని సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ సింగరేణిలో ఎందుకు? సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ ద్వారా కాంట్రాక్టర్లను బయట పెట్టి, మభ్యపెట్టి రింగ్ గా ఏర్పడి సింగరేణిని దోచుకోవాలని కుట్రలు చేస్తున్నారు. అంతే కాకుండా గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది. ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే, కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పుడు వరకు టెండర్ల దోపిడి పై ఎందుకు స్పందించడం లేదు? కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడింది. కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారుఅని పలు డిమాండ్స్ తో సింగరేణి తల్లి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. టెండర్లలో జరిగిన దోపిడీ పై సీబీఐ దర్యాప్తు చేయాలని దోపిడికి సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ కబంద హస్తాల నుండి సింగరేణిని కాపాడాలని సింగరేణిలో మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించాలని కారుణ్య నియమాకాలను అమలుపరచాలని .రిటైర్డ్ ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే చెల్లించాలని . రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 48 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందచేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు వనమా రాఘవేంద్రరావు కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ ఎంపీపీలు శాంతి సోనా చుంచుపల్లి మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్ సర్పంచులు ఉపసర్పంచులు సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతానియమాలను పాటించాలి..

● పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి




**పెబ్బేరు జనవరి21 (సి కే న్యూస్)**ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని హెల్మెట్ ధరించి వాహనం నడపాలని లేదంటే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి హెచ్చరించారు.రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పై 10 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు బుధవారం పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలిపారు.జర్నలిస్టులకు, టూవీలర్లకు సైతం రోడ్డు భద్రతా మాసోత్సవాలు, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పెబ్బేరుకు వచ్చేవారు కాని,ఇక్కడి నుంచి హైవేల మీదుగా వేరే ప్రాంతాలకు వెళ్లే టూవీలర్స్ వారు తప్పనిసరి హెల్మెట్ పెట్టుకోవాలని,అదేవిధంగా కార్లలో ప్రయాణించే డ్రైవర్లు సీట్ బెల్టు పెట్టుకోవాల్సిందేనని సూచించారు.అప్పుడే ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందని చెప్పారు.మైనర్లకు వాహనాలు ఇస్తే మాత్రం తల్లదండ్రులకు శిక్ష తప్పదని,ఎలక్ట్రిక్ వెహికిల్స్ స్పీడ్ తక్కువగా వెళ్లాలని,డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరి అని చెప్పారు.రూల్స్ మీరితే ఫైన్లు, కేసులు వేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో 2వ ఎస్ఐ దివ్యా రెడ్డి,ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ నరసింహా,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, జర్నలిస్టులు,టూవీలర్లు పాల్గొన్నారు.

# సంక్షేమం, సంస్కరణ, సమైక్యత మన ధ్యేయం...

● ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి.




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం 22 జనవరి :**ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమై, న్యాయవాదుల సంక్షేమం, 41ఏ సిఆర్ పిసి / 35(3) బి.ఎన్.ఎస్.ఎస్ వరణలు, అలాగే పార్లమెంట్ మరియు తెలంగాణ అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లిన ప్రతిపాదనలు వివరించారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ డ్రాఫ్ట్ లో సలహాలు సూచనలు. అలాగే వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రొటెక్షన్ యాక్ట్ వంటి న్యాయవాదుల హక్కుల అంశాలపై తన నిరంతర కృషిని వివరించారు.
సభలో పాల్గొన్న న్యాయవాదులు, ఆయన సేవలను ప్రశంసించారు.
దిలీప్ తాళ్లూరి రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల లో న్యాయవాదుల హక్కుల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.

# బాల కార్మికుల నిర్మూలనకు ఆపరేషన్ స్మైల్‌ను సమష్టిగా విజయవంతం చేయాలి..

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 21,**బాల కార్మికుల నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించి, విద్యను అందించే బాధ్యతను సంబంధిత శాఖలు సమన్వయంతో నిర్వర్తించాలని తెలిపారు. కుటుంబాలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడంతో పాటు, అవసరమైతే సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించాలని ఆదేశించారు. బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.
పాఠశాలల్లో విద్యార్థులకు ఆపరేషన్ స్మైల్ టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో, ఆశ్రమాలలో ఉన్న పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారికి నాణ్యమైన విద్యతో పాటు సాధారణ జీవితాన్ని గడిపే అవకాశం కల్పించవచ్చని తెలిపారు.
ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, రెస్క్యూ కార్యకలాపాలకు అవసరమైన వాహనాలు తదితర సౌకర్యాలపై నివేదికలు అందించాలని తెలిపారు. అందిన నివేదికల ఆధారంగా అవసరమైన వసతులు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఈ సంవత్సరం జనవరి 1 నుంచి ఇప్పటివరకు 25 మంది పిల్లలను ఆపరేషన్ స్మైల్ ద్వారా రెస్క్యూ చేయడం జరిగింది అని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.
ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, సిపిఓ సంజీవరావు, జిల్లా కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, సి డబ్ల్యు సి మెంబర్లు, సాదిక్ పాషా, సుమిత్ర దేవి, అంబేద్కర్, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
- సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు
- రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని,
విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.
జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, జాతీయ రోడ్డు భద్రతా మాసం2026లో భాగంగా, రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.
ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీఇన్‌స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీఇన్‌స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీఇన్‌స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో
135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో
484 బస్సుల్లో 320 బస్సుల రీఇన్‌స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీఇన్‌స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు.
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,
విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లను కొనసాగిస్తుందని తెలిపారు.
భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, అధికారులు, తదితరులు వున్నారు.

# సీఎం కప్ ఆటలను ప్రారంభించిన తల్లాడ ఎంపీడీవో ఏనుగు సురేష్ కుమార్, మిట్టపల్లి సర్పంచ్ పోట్రు సప్న....

కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచులు,సెక్రెటరీలు,...



**తల్లాడ, జనవరి 21( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్):::** మండల పరిధిలోని మిట్టపల్లి హైస్కూల్ నందు జరుగుతున్న కస్టర్ స్థాయి సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తల్లాడ మండలం ఎంపీడీవో ఏనుగు సురేష్ కుమార్, సర్పంచ్ పోట్రు స్వప్న రూబెన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు ఆటలు ఉపయోగపడతాయని విద్యారంగం తో పాటు స్పోర్ట్స్ కోటాలో కూడా చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు,ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని విద్యార్థులు అంతా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశారు, పాత మిట్టపల్లి సెక్రెటరీ నీ ప్రత్యేకంగా ఏర్పాటు విషయంలో అభినందించారు.
ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్, నూతనకల్ సర్పంచ్, లక్ష్మీపురం సర్పంచ్, రామానుజవరం సర్పంచ్ , ఉప సర్పంచులు పీఈటీలు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -22**
పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.
మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు.
క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.
ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు
టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర్‌ఓ లు, 55 మంది ఏఆర్‌ఓ లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్ఎస్టి, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.
5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహా, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 22 :** టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి. హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు పునరంకితం : డి. రాజా

- బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో –జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. –సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ –సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనిల్



**తల్లాడ జనవరి 21 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం నూతనకల్లు గ్రామంలో బుధవారం పోలజు సురేష్ ప్రియరాణి దంపతుల కుమార్తెల ఓణీ ల అలంకరణ వేడుక గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరైనారు. చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**యాదగిరి నియోజకవర్గ సికే న్యూస్ ప్రతినిధి** జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు సాయిరాం, గోపి నందేవ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

వరుస చేరికలతో రాబోయే బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందని ఎమ్మెల్యే గారు అన్నారు

అనంతరం బిచ్కుందలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు భూమి పూజ చేశారు,

ఈ కార్యక్రమాల్లో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# భారత రాజ్యాంగానికి ఎన్నెన్నో సవాళ్లు

- దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలు
- జీవధాతువులైన ప్రాథమిక హక్కులు- ప్రజాస్వామ్య లోపం
- అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం
- ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో సెమినార్
- 'భారత రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్ల'ను విశ్లేషించిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ.కాశీం



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం**

భారత రాజ్యాంగం కులతత్వం, మతతత్వం, కార్పొరేట్ రాజకీయాల పెత్తనం, అవినీతి, లౌకికతత్వం లోపించటం, అణగారిన వర్గాల సమస్యలు, ప్రాథమిక హక్కుల అమలులో అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ఇవి దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి మీటింగ్ హాల్ లో బోడపట్ల రవీందర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన ' భారత రాజ్యాంగం–ఎదురవుతున్న సవాళ్లు'పై సెమినార్ లో కాశీం విశ్లేషించారు. భారత రాజ్యాంగానికి జీవధాతువులైన ప్రాథమిక హక్కులు–ప్రజాస్వామ్యం సందిగ్ధంలో పడినవి అన్నారు. అసమానతలు లేని రాజ్యాంగ పరిరక్షణే కమ్యూనిస్టుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, లింగ, ప్రాంతం, భాష అసమానతలు లేని రాజ్యాంగాన్ని కోరుతున్నామని తెలిపారు. ప్రాథమిక హక్కులు అమలైన చోట ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని నెహ్రూ అన్న మాటలకు భిన్నమైన పరిస్థితులు నేడు ఉన్నాయన్నారు. దేశ ప్రజలకు విశ్రాంతితో జీవించే స్థితి కూడా లోపించింది అన్నారు. వర్గ అసమానతలు తగ్గించాలని రాజ్యాంగం చెబుతున్నా... నానాటికీ అవి పెరిగిపోతూనే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ విధానమంటే ఓ మనిషికి ఓటు హక్కు ఉండటం, ప్రజాస్వామ్యానికి ఓటు అనేది విలువైనదై ఉండాలని చెప్పారు. ప్రతిపక్షాలు బలీయమైన శక్తిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ప్రభుత్వ రూపం, సామాజిక వ్యవస్థ రూపమని పేర్కొన్నారు. అటువంటి ప్రజాస్వామ్యంలో నియంతృత్తో చట్టాలు రూపొందించకూడదని రాజ్యాంగం చెబుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ప్రజా చైతన్యం పరిఢవిల్లటమని అర్థం అన్నారు. కారల్ మార్క్స్ చెప్పినట్లు వర్గ రహిత సమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమాజాన్ని విప్లవకరంగా మార్చాల్సిన బాధ్యత కమ్యూనిస్టులదేనని సూచించారు. నిస్వార్థ పోరాట చరిత్ర కమ్యూనిస్టులకే ఉందని.... నిర్బంధాలు దాడులు హత్యలు ఉన్నా కమ్యూనిస్టు సిద్ధాంతానికి చావు లేదని, అదే పెట్టుబడిదారులు, దోపిడీదారుల భయం అని పేర్కొన్నారు. చలనంలో ఉండే మెదడు సమాజం ప్రగతిదాయకంగా మారాలని ఆశిస్తుందని మార్క్స్ అన్న మాటలను గుర్తు చేశారు.

**లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కుల, మత తత్వాలు**

కులతత్వం, మతతత్వం: రాజ్యాంగం లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో కుల, మత విభజనలను పెంచుతున్నాయని తెలిపారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల నియంత్రణలో రాజకీయాలు ఉండటం, వారి వ్యాపార ప్రయోజనాల కోసం రాజ్యాంగ లక్ష్యాలను పక్కన పెట్టడం ఒక పెద్ద సమస్యగా సూచించారు. అవినీతి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తూ, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు సరిగా అమలు కావడం లేదన్నారు. సామాజిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను తగ్గించకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని అంబేద్కర్ రాజ్యాంగాన్ని సమర్పించే సమయంలో ఉటంకించిన వ్యాఖ్యలు నేటికీ వాస్తవ రూపాలుగానే ఉన్నాయన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ సూత్రాలను కార్పొరేట్ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు.

**రాజ్యాంగానికి స్వతంత్రత లోపం**

ఎన్నికల ప్రక్రియ, పాలనలో అవినీతి పెరుగుతుందని అన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం వంటి సంస్థల స్వతంత్రత లోపిస్తోందన్నారు. పార్లమెంటరీ హక్కులు హరించి వేయబడుతున్నాయని తెలిపారు. మన విద్యలో శాస్త్రీయత లోపిస్తోందన్నారు. రాజ్యాంగపు ప్రాథమిక స్ఫూర్తిని దెబ్బతీసే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. రాజ్యాంగం ఆశయాలను కాపాడటం, ప్రజల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం అవసరమని అన్నారు. ఈ సెమినార్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ ప్రొఫెసర్ కాశీంకు పుస్తక బహూకరణ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక నాయకులు ఎం. సుబ్బారావు, నరేందర్, బాలాజీ సింగ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాల సమావేశంలో 33 శాతం బిల్లు ప్రవేశ పెట్టాలి




ఎన్ఎఫ్ఎడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎంతో కాలంగా మహిళలు పోరాటాలు చేస్తున్నారన్నారు. 1996 సెప్టెంబర్లో పార్లమెంటు సమావేశాల్లో భారత జాతీయ మహిళా సమైక్య –అప్పటి ప్రధాన కార్యదర్శి గీతాముఖర్జీ పార్లమెంటులో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళల చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతూనే ఉన్నారని ఆమె తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళలకు తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. తగినంత సంఖ్యాబలం ద్వారా పార్లమెంటు, శాసనసభలలో వారు తమ హక్కులను వినిపించాల్సిన సమయం గీతాముఖర్జీ తన ప్రసంగంలో చెప్పారనే విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం చాలా రంగాల్లో మహిళలు తమ –శక్తియుక్తులతో, తెలివితేటలతో రాణిస్తున్నారని కానీ రాజకీయాల్లో మాత్రం మహిళల పాత్ర తక్కువేనన్నారు. ఇప్పటి వరకు లోక్సభలో ఉన్న 542 సీట్లకు 78 మంది మహిళా ఎంపిలు ఉండటం శోచనీయమన్నారు. రాజ్యసభలో వారి –సంఖ్య 24తో మరింత దారుణంగా ఉందన్నారు. 33 శాతం ఉండాల్సిన రిజర్వేషన్ 13.3 శాతం మాత్రమే ఉందన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయాల్లోకి వస్తే అసమానతలు తొలుగుతాయని ఆమె –అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. సుజన, –ఎన్. జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మందా సదాలక్ష్మి, ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, జిల్లా నాయకురాలు మందడపు రాణి, బత్తినేని నీరజ, ఎస్కె రంజాన్బీ తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్

- డి. రాజా
- లెనినకు ఘన నివాళి

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని –అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్బోధించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్ధతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ –నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్త్ కౌర్, రామకృష్ణ పాండా, గిరిష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవస్గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

- పెరుగుతున్న వ్యవసాయ దిగుమతులతో సంక్షోభంలోకి సాగు రంగం
- ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య




**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహుముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు –రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని –తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా జరిగే బంద్కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంపన్న వర్గాల పైనే మోడీ ప్రేమ



- మతోన్మాద వ్యతిరేక శక్తులను కూడగడతాం
- మోడీ పాలనలో సంక్లిష్ట స్థితికి దేశం
- ట్రంప్స్ సామ్రాజ్యవాద ధోరణి
- కేరళను కాపాడుకుంటాం- బలాన్ని పెంచుకుంటాం
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం: మోడీకి ఈ దేశంలో రైతులు, కార్మికుల గురించి పట్టదని ఆయన ప్రేమంతా సంపన్న వర్గాలపైనేనని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తున్నా కనీసం ఖండించలేని స్థితిలో భారత ప్రధాని మోడీ ఉన్నారని ఆయన తెలిపారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ముగిసిన తర్వాత ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ప్రదర్శనను, బహిరంగ సభను విజయవంతం చేశారన్నారు. ఈ ఉత్సవాలకు వేదికగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఐ శాఖలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ సామ్రాజ్యవాద ధోరణితో వ్యవహరిస్తూ అత్యంత ప్రమాదకారిగా మారుతున్నారని ఈ సమయంలో వెనుజులాకు తాము మద్దతుగా నిలుస్తున్నామన్నారు. వెనుజులాపై దాడి కేవలం ఆయిల్ సంపద కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేయవద్దని భారత్పై ఒత్తిడి తీసుకు వస్తున్నా మోడీ స్పందించడం లేదని నోరు మెదిపే సాహసం కూడా చేయలేకపోతున్నారని రాజా ఆరోపించారు. పాలస్తీనా, వెనుజులాలకు అంతర్జాతీయ మద్దతు పెరుగుతుందన్నారు.

భారతదేశాన్ని నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మోడీ చెబుతున్నారని కానీ దేశంలో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆశ్రిత పెట్టుబడిదారి విధానంతో దేశం విచ్ఛిన్నం దిశగా ప్రయత్నిస్తుందని రాజా తెలిపారు. అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులు శ్రామిక జనులను దోపిడీ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం అవుతుందని ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఇటువంటి సమయంలో ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎయిర్పోర్టులు, ఓడరేవులు, అగ్రికల్చర్, ఎలసి, అణు విద్యుత్ కేంద్రాలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని రాజా తెలిపారు. ఎన్ఆర్ఇజీఎస్ పథకాన్ని పోరాడి సాధించుకుంటే దానిని రద్దు చేసేందుకు బిజెపి కుట్ర చేస్తుందని ఇందుకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతునిస్తూ సమ్మె జయప్రదానికి కృషి చేస్తుందన్నారు. సంఘ్ పరివార్ శక్తులు కులాన్ని, మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. సనాతన ధర్మం, మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని ఆయన తెలిపారు. మతతత్వ శక్తుల కారణంగా దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ఆయన తెలిపారు. గవర్నర్ల వ్యవస్థను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు స్థానిక ప్రభుత్వాలను ఇబ్బందులు పెడుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను గవర్నర్ శాసించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్య రంగంలోనూ మతాన్ని చొప్పిస్తున్నారని విద్యా వ్యవస్థను వ్యాపారమయంగా మార్చారని రాజా తెలిపారు. పార్లమెంటును నిర్వీర్యం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారని బిజెపి పాలన ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో సాగుతుందని ఆయన తెలిపారు. దేశంలో లౌకికవాద ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని సమైక్య పోరాటం చేస్తామన్నారు. కేరళను కాపాడుకోవడంతో పాటు త్వరలో ఎన్నికలు జరగనున్న మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో కలిసి వచ్చే శక్తులతో కలిసి బలాన్ని పెంచుకుంటామన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం అంటే త్యాగాలు, పోరాటాలేనని ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు, పోరాటాలకు సమాయత్తం అవుతామని రాజా తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎస్కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేస్తాం...

- మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు....





(మహబూబాబాద్ జిల్లా సీకే న్యూస్ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తొర్రూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండ సమీపంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అధికార అండతో నిరుపేదలకు మంజూరు చేయకుండా సంబంధిత కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు..

పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందంజలో ఉందంటే దానికి కారణం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారేనని స్పష్టం చేశారు. తొర్రూరు మండలాన్ని మున్సిపాలిటీగా మార్చి, సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన మహానీయుడు కేసీఆర్ అని కొనియాడారు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు..

తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులలో 16 వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు...

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పాలకుర్తి, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేదు... మేడారం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

- మేడారం జాతరకు మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపు..!
- ఇంటి వద్దకే మేడారం ప్రసాదం... భక్తులకు అరుదైన అవకాశం





(మహబూబాబాద్ జిల్లా సీకే న్యూస్ గిరిజనుల ఆరాధ్య దైవమైన వనదేవతల మేడారం మహా జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ శుభవార్త అందించింది. మేడారం జాతరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సుల టికెట్ ధరలను అధికారులు ఖరారు చేశారు. తొర్రూర్ డిపో నుంచి మొత్తం 100 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నట్లు డిపో మేనేజర్ వి. పద్మావతి తెలిపారు. తొర్రూర్ డిపో నుంచి మేడారం వెళ్లే పెద్దలకు టికెట్ ధర రూ.360, పిల్లలకు రూ.200గా నిర్ణయించారు. అదే విధంగా వరదన్నపేట నుంచి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.150గా టికెట్ ధరలు నిర్ణయించారు. ఈ నెల 25 నుంచి 31 వరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు మేడారం అమ్మవారి గద్దెల వరకు నేరుగా ప్రయాణిస్తాయని డిపో మేనేజర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఈ స్పెషల్ బస్సుల్లో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. అలాగే మేడారం ప్రసాదాన్ని ఇంటి వద్దకే అందించే అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ సదావకాశాన్ని తొర్రూర్ మరియు పరిసర ప్రాంతాల భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. టికెట్ ధరలు, బస్సుల వివరాలపై విస్తృత ప్రచారం చేపట్టినట్లు వెల్లడించారు.

## వసంత పంచమి పేరుతో వింత అడ్మిషన్లు..!



ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్..

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సీకే న్యూస్ వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన కార్పొరేట్ స్కూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) పూర్ణచంద్ర రావుకు ఏఐవైఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కాకముందే వసంత పంచమి పేరుతో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ స్కూళ్లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులే ధ్యేయంగా కార్పొరేట్ స్కూళ్లు పనిచేస్తూ, వింత వింత పేర్లతో అడ్మిషన్లు నిర్వహిస్తూ, భారీ డిస్కౌంట్ల ముసుగులో తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా విస్మరించి, పాఠశాలలకు సంబంధించిన జీఓలను తుంగలో తొక్కుతూ కార్పొరేట్ స్కూళ్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా, భారీ ఫ్లెక్సీలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నా విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వసంత పంచమి పేరుతో జరుగుతున్న అక్రమ అడ్మిషన్లను వెంటనే అడ్డుకోకపోతే అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు హరికృష్ణ నాయక్, గండికోట శివ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ లో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



(టేక్మాల్ సీకే న్యూస్ జనవరి 21) మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సోషల్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టేక్మాల్ మండల విద్యాధికారి సుజాత, స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ హాజరై ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం. ఈ. ఓ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు నేటి ప్రపంచంలో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అందుకోసం ఇలాంటి పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇదే స్ఫూర్తితో రాబోయే పరీక్షలు విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో తెలుగు మీడియం నుండి మొదటి స్థానంలో వి. ఐశ్వర్య జడ్పీహెచ్ఎస్ టేక్మాల్ రెండవ స్థానంలో పి. ప్రవళిక జడ్పీహెచ్ఎస్ టేక్మాల్, మూడవ స్థానంలో వైష్ణవి జడ్పీహెచ్ఎస్ ధనురా అలాగే ఇంగ్లీష్ మీడియం నుండి మొదటి స్థానంలో త్రినాథ్ జడ్పీహెచ్ఎస్ టేక్మాల్, రెండవ స్థానంలో నైత్రిక జి ఎం ఎస్ టేక్మాల్, మూడవ స్థానంలో రేణుక జడ్పీహెచ్ఎస్ టేక్మాల్ నిలిచారు. వీరందరికి అతిథుల ద్వారా బహుమతులు, సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండలం సోషల్ ఫోరమ్ కన్వీనర్ బి. అశోక్, ఉపాధ్యాయులు శాంసన్ రెడ్డి, సి. హెచ్. అశోక్, శ్రీకాంత్ రెడ్డి, బీరప్ప, రజాక్ మియా, పి. రవి, మల్లారెడ్డి, మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు!



యాదగిరి నియోజకవర్గ సీకే న్యూస్ పిట్లం మండల కేంద్రంలో మార్కండేయుని జయంతి వేడుకలను బుధవారం రోజు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పిట్లం పట్టణ అధ్యక్షులు చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ, పద్మశాలీలంతా ఏకతాటిపై వచ్చి కులదైవమైన మార్కండేయని జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. గ్రామంలోని పురవీధుల గుండా మార్కండేయని శోభయాత్ర నిర్వహించిన క్రమంలో మహిళలు కోలాటాలు, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.

అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సలుపుల మధు మండల అధ్యక్షుడు గుర్రపు బాలరాజ్ చిట్యాల కృష్ణ బైరోల రోహన్ శ్రీకాంత్ బాలరాజ్ మధు మహిళలు పాల్గొన్నారు

## అనాథ విద్యార్థికి చేయూత!

- సబ్ కలెక్టర్ ఆదేశాలతో ఆశ్రయం కల్పించిన అధికారు



యాదగిరి నియోజకవర్గ సీకే న్యూస్ పిట్లం మండలంలోని తిమ్మా నగర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న బోండ్ల ప్రణయ్ తండ్రి బాలయ్య వయసు 13 సంవత్సరాలు ఇతని తల్లితండ్రులు అనారోగ్యంతో చనిపోగా విద్యార్థి అనాథగా మిగిలిపోయాడు ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి దృష్టికి తీసుకెళ్లగా మానవతా దృక్పథంతో స్పందించిన సబ్ కలెక్టర్ వెంటనే తహసిల్దర్ తో మాట్లాడి ఆ విద్యార్థికి ఆశ్రమం కల్పించాలని ఆదేశించడంతో, పిట్లం మండలంలోని ఎస్సీ హాస్టల్ లో విద్యార్థికి ఆశ్రయం కల్పించినట్లు తహసిల్దార్ మహేందర్ కుమార్ తెలిపారు. ఎలాంటి ఆసరా లేకుండా నిరాశ్రయంగా మిగిలిపోయిన అనాథ విద్యార్థి పట్ల అధికారులు చూపించిన చొరవకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# గందరగోళంలోకి నెట్టేసిన శ్రద్ధా

-సాహో- చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన నటి శ్రద్ధా కపూర్. తనదైన అందం, నట ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీని ఆరాధించని బోయ్స్ లేరంటే అతిశయోక్తి కాదు. శ్రద్ధా ఇటీవల స్త్రీ2 లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. హారర్ సినిమాలో శ్రద్ధా నటనకు మంచి మార్కులే పడ్డాయి. తదుపరి క్రిష్ 4లోను శ్రద్ధా కపూర్ నటించనుంది. ఇక శ్రద్ధా నిరంతర ఇన్ స్టా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. ఈ భామ తాజాగా పింక్ ఫ్రాక్ ధరించిన ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, దాంతో పాటే ఒక కొటేషన్ కూడా ఇచ్చింది. --గులాబ్ అంటే గులాబీ, గులాబీలు ఎరుపు, ఎరుపు అంటే లాల్, కానీ గులాబీ అంటే పింక్? సరైన గందరగోళం-- అని ఒక కవితను రాసింది. అయితే ఈ కవిత్వం పాఠకుల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టింది. శ్రద్ధాను సోషల్ మీడియాల్లో అనుసరిస్తున్న లక్షలాది మంది కన్ఫ్యూజన్ లోకి వెళ్లిపోయారు. ఈ రంగు-పద విరుద్ధతను హైలైట్ చేసిన విధానం ఆకర్షణీయంగా ఉన్నా, శ్రద్ధా లోతైన పరిభాషను అర్థం చేసుకోవడం కుర్రాళ్ల వల్ల కాలేదు. -గులాబ్- అనే పువ్వుకు మూలం రోజ్. చాలా గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి... అని కూడా ఇందులో వివరంగా ఉంది. అయితే శ్రద్ధా విసిరిన పజిల్‌ను పూరించడానికి ప్రయత్నించిన అభిమానులు ఇంకా కన్ఫ్యూజన్ లోనే ఉన్నారు. శ్రద్ధా 9.3 కోట్ల మంది ఫాలోవర్లతో భారతీయ చిత్రపరిశ్రమలో క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది.

ఈ పోస్ట్ చేసిన మొదటి 60 నిమిషాల్లోనే 10,000 కంటే ఎక్కువ కామెంట్లు వినిపించాయి. ఈ పోస్ట్ కి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ ఛమత్కారంగా స్పందించారు. శ్రద్ధ మాత్రమే భాషా సంక్షోభాన్ని ఇంత సౌందర్యంగా కనిపించేలా చేయగలదు! అని ఒకరు రాసారు. చాలామంది ఆమె -స్త్రీ- వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. గులాబీ-గులాబీ తర్కం కంటే ఓ -స్త్రీ- రహస్యాన్ని కనుగొనడం సులభం అని కొందరు సరదాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి శ్రద్ధా ఫజిల్ తాలూకా గందరగోళం నుంచి బయటపడటం ఎవరి వల్లా కాలేదు!



‘జాతిరత్నాలు’ సినిమాతో ‘చిట్టి’గా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకున్న పొడుగు కాళ్ళ సుందరి ఫారియా అబ్దుల్లా. తన హైట్, గ్లామర్‌తో ఇండస్ట్రీలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ, వెండితెరపై కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువ యాక్టివ్‌గా ఉంటారు. 2026 న్యూ ఇయర్ సందర్భేగా ఈ బ్యూటీ షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ లేటెస్ట్ ఫొటోషూట్?లో ఫారియా క్రీమ్ వైట్ కలర్ ఆఫ్ షోల్డర్ డిజైనర్ డ్రెస్?లో మెరిసిపోతున్నారు. ఈ డ్రెస్ కింది భాగంలో నలుపు రంగుతో వేసిన స్కెచ్ ఆర్ట్ డిజైన్ చాలా కొత్తగా, ఆర్టిస్టిక్?గా ఉంది. మోకాళ్ళ వరకు ఉండే ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌లో ఆమె లుక్ చాలా క్లాసీగా, అంతే స్టైలిష్‌గా కనిపిస్తోంది. స్టైలింగ్ విషయంలో ఫారియా ఎప్పుడూ కొత్తదనం చూపిస్తారు. ఈ లుక్?లో చెవులకు పెద్ద సైజు ముత్యాల కమ్మలు ధరించి రాయల్ లుక్?ను సొంతం చేసుకున్నారు. జుట్టును సగం పైకి కట్టి మిగిలిన కురులను భుజాలపైకి వదిలేసి ఆమె ఇచ్చిన ఫోజులు కుర్రాళ్ళను కట్టిపడేస్తున్నాయి. డ్రెస్?పై ఉన్న బ్లాక్ ప్రింట్‌కు మ్యాచింగ్?గా నల్లటి పాయింటెడ్ హీల్స్ ధరించి పర్ఫెక్ట్‌గా రెడీ అయ్యారు. ఫారియా కెరీర్ విషయానికి వస్తే, 2025 ఆమెకు అంతగా కలిసి రాలేదనే చెప్పాలి. ‘మత్తు వదలరా 2’, ‘గుర్రం పాపిరెడ్డి’ వంటి సినిమాల్లో నటించినా, అవి ఆమె కెరీర్ గ్రాఫ్‌ను పెంచలేకపోయాయి. సినిమాలైతే వచ్చాయి కానీ, స్టార్ హీరోయిన్ రేంజ్?ను మాత్రం అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆమె చేతిలో చెప్పుకోదగ్గ భారీ ప్రాజెక్టులేవీ లేవు. అయితే, 2026లో మాత్రం గట్టిగా కొట్టాలనే కసి ఆమెలో కనిపిస్తోంది. “హ్యాపీ న్యూ ఇయర్ మై ఫ్యామిలీ.. 2026లో దుమ్మురేపుదాం” అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ ఆమె ఆత్మవిశ్వాసాన్ని చూపిస్తోంది. హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా తన గ్లామర్, టాలెంట్?తో ఫారియా ఈ ఏడాదైనా సాలిడ్ బ్రేక్ అందుకుంటుందేమో చూడాలి. ఆమెలోని ఈ కొత్త ఎనర్జీ చూస్తుంటే కచ్చితంగా బౌన్స్ బ్యాక్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## వైట్ డ్రెస్‌లో ఫారియా మాయ



## సెన్సార్ వివాదం..మధ్యలో ‘ధురంధర్ 2‘ చర్చ?



విజయ్ కథానాయకుడిగా నటించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ -జన నాయగన్-. హెచ్. వినోద్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా రిలీజ్ ప్రశ్నార్థకంలో పడిన విషయం తెలిసిందే. జనవరి 9న విడుదల కావాల్సిన ఈ మూవీకి సెన్సార్ వారు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో రిలీజ్ వాయిదా పడింది. ఆ తరువాత సీబీఎఫ్‌సీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయడం, పలు కట్‌లు సూచించడంతో దానికి మేకర్స్ అంగీకరించి మళ్లీ సెన్సార్‌కి పంపించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో టీమ్ మద్రాస్ హై కోర్టుని ఆశ్రయించడం, కోర్టు తీర్పుని సెన్సార్ విభాగం సవాల్ చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు సినిమా రిలీజ్ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మూవీ రిలీజ్, సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో మంగళవారం మద్రాస్ హైకోర్టులో వాదనలు జరిగాయి. దాదాపు మూడు గంటలకు పైగా సుధీర్ఘ వాదనలు జరగ్గా ఛీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాత్సవ, జస్టిస్ జి. శ్రీ అరుళ్ మురుగన్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. గతంలో -జన నాయగన్- టీమ్‌కు ఊరటనిస్తూ యు/ఏ సర్టిఫికెట్ జారీ చేయాలని సింగిల్ జడ్జ్ బెంచ్ సెన్సార్ బోర్డ్‌ని ఆదేశించడం, ఆ తీర్పుని సీబీఎఫ్‌సీ సవాల్ చేయడంతో దానిపై స్టే విధించడం తెలిసిందే. సీబీఎఫ్‌సీ డివిజన్ బెంచ్‌కు వెళ్లడంతో -జన నాయగన్- రిలీజ్‌కు బ్రేకులు పడ్డాయి. అయితే తాజాగా మంగళవారం మద్రాస్ హైకోర్టులో జరిగిన వాదనల్లో ఓ గమ్మత్తైన విషయం జరిగినట్టుగా తెలుస్తోంది. -జన నాయగన్- సెన్సార్ వివాదంపై వాదనలు జరుగుతున్న సమయంలో చిత్ర నిర్మాత -ధురంధర్ 2- సినిమాని ఉదాహరణ చూపించారట. వెంటనే ఈ అంశాన్ని లేవనెత్తిన కేవీఎన్ ప్రొడక్షన్స్ తరుపు న్యాయవాది సతీష్ పరాశరన్ -ధురంధర్ 2- మూవీని ప్రస్తావిస్తూ సెన్సార్ సర్టిఫికెట్ జారీకి ముందే సినిమా రిలీజ్ డేట్‌లని ప్రకటించడం చాలా కాలంగా ఆనవాయితీగా వస్తోందని వాదించారట. ఈ సందర్భంగా ఛీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాత్సవ, జస్టిస్ జి. శ్రీ అరుళ్ మురుగన్ నేతృత్వంలోని ధర్మాసనం సెన్సార్ సర్టిఫికెట్ రాకుండానే ఇలా సినిమాల రిలీజ్ డేట్‌లని ప్రకటించడంపై ఆందోళన వ్యక్తిం చేసిందట. అయితే కేవీఎన్ ప్రొడక్షన్స్ తరుపు న్యాయవాది సతీష్ పరాశరన్ మాత్రం మా సినిమా రిలీజ్‌కు ఇప్పటికే 22 దేశాల్లో అనుమతి లభించిందని కోర్టుకు స్పష్టం చేశారట. అంతే కాకుండా ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ పార్ట్‌నర్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ మూవీ రిలీజ్ విషయంలో డిసెంబర్ 31 లోగా స్పష్టత రాకపోతే సదరు నిర్మాణ సంస్థపై కేసు వేస్తానని చెప్పిందని ఈ సందర్భంగా స్పష్టం చేశారట. తాజా విచారణ నేపథ్యంలో -జన నాయగన్- ఇప్పట్లో రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. సెన్సార్ వివాదం కొలిక్కి రాకపోతే విజయ్ -జన నాయగన్- మెడకు మరో కేసు చుట్టుకునే ప్రమాదం ఉందని, ఓటీటీ పార్ట్‌నర్ అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా రంగంలోకి దిగి కేసు వేసే ప్రమాదం లేకపోలేదని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. అదే జరిగితే విజయ్ ప్రొడ్యూసర్ నిండా మునగడం ఖాయమనే చర్చ సర్వత్రా వినిపిస్తోంది. మరి ఈ వివాదానికి తెర పడేది ఎన్నడో.. విజయ్ -జన నాయగన్- థియేటర్లకు వచ్చేది ఎన్నడో.